# బే ఏరియాలో తెలుగుదనం పండిన వేళ

తేది: 19 జూన్ 2010

కాలిఫోర్నియా, ఫ్రీ మాంట్ సిటి లోని పార్క్ థియేటర్ లో అమెరికాలోని తెలుగు వారందరి కొరకు బాటా (బే ఏరియా తెలుగు అసోసియేషన్) వారు **“పదహారణాల తెలుగు పల్లకి”** అనే తెలుగు ఫ్యాషన్ షో కార్యక్రమాన్ని *టివి9 మరియు రఘు మల్లాది గార్లతో సంయుక్తంగా నిర్వహించారు.*

ఈ కార్యక్రమానికి తెలుగు తల్లి ముద్దు బిడ్డలంతా తెలుగు సాంప్రదాయం ఉట్టి పడేవస్త్ర *ధారణతో, మూడేళ్లయినా నిండని బుడి బుడి బుడతలూ 60 ఏళ్ళ వయసైన పెద్దల్లా పంచెలు కండువాలు ధరించి హీరో వేషధారులై, పాలుగారుతున్న ముద్దులొలికే పసి పాపలు సైతం పడుచుపిల్లల్లి మరిపించే పట్టు పరికిణీ జాకెట్, కట్టూ, బొట్టు,గాజులు గట్రాధరించి హీరోహిన్లై, పదహారణాల పడుచులసంగతి చెప్పనలవిగానంతగా అందర్నీ అబ్బురపరిచేలా కుందనపు బొమ్మల్లా, మరియు అమ్మలు ఆమ్మమ్మలు అంతా పట్టు చీరలతో ఆమెరికా ఎ॰రికి* ***“తెలుగు వారంటే“*** *ఏమిటో తెలిపే కట్టూ, బొట్టులతో, మా సంస్కృతికిమించిన మరో సంస్కృతి లేదనేంతగా చిన్నారుల చిటికెన వేళ్ళు పట్టుకొని కళాప్రాంగణానికివస్తుంటే, ప్రాంగణం ప్రారంభంలో వీరందర్నీ రెండు పెద్ద ఏనుగులు హూంకారలతో జూంకారాలతో స్వాగతమిస్తునట్టు నిర్వాహకుల ం ప్రాంగణాన్ని తీర్చి దిద్దారు.*

ఒక్కొక్కరుగా కొద్దిసేపట్లోనే హాలంతా తెలుగుదనంతో మురిసి పోయింది. అమ్మలు అమ్మమ్మలు పిల్లల్ని ఇంట్లో తీర్చి దిద్దింది చాలదన్నట్లు మరోమారు తీర్చి దిద్దారు. కార్యక్రమనిర్వాహణ బాధ్యతను వ్యాఖ్యాతగా ప్రసిద్ధి చెందిన విజయ ఆసూరిగారికి అప్పగించగా, ఎంతో సమయస్ఫూర్తితో, హుందాగా, అందర్నీ నవ్వించి కవ్విస్తూ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయించారు.

ఈ కార్యక్రమానికి జడ్జీలుగా టివి9 నుండి హరి,రమ్య & హైద్రాబాద్ నైటింగేల్ సిస్టర్స్ గా పేరొందిన శిల్ప, దీపిక లు వ్యవహరించవలసిందిగా బాటా అధ్యకురాలు శ్రీలువెలిగేటి కోరి నంతనే వారిని స్వాగతిస్తూ ఆహ్వానించారు.

మొదటి జట్టుగా 3 సం. నుండి 7 సం. వరకు వేదికపైకి ఆహ్వానించారు. ఈ చిన్నారు ప్రదర్శన చూడముచ్చటగానున్నందున ప్రేక్షకులు వన్స్ మోర్ నినాద'లతో మరోసారి ప్రదర్శిం చి అందర్ని మంత్ర ముగ్దులను చేసారు. రెండవ బ్యాచ్‌గా 8 నుండి 12 సం. వారినిపిలువగా చక్కని అభినయంతో, వయ్యారాలు ఒలకబోస్తూ అత్యద్భుతంగా ప్రదర్శించారు. చివరగా మూడవ బ్యాచ్ 13 సం. నుండి 25 సం. తెలుగు పడుచులంటే తెలుగు దనమంటే ఏమిటనేది వారికట్టూ, బొట్టూ, గాజులు, మాటా, మంచీ, హావ భావాలు, కూచిపూడి భంగిమలు వినయ విధేయతలేనని తేల్చి చెప్పినట్లు చేసి చూపారు. వారి తల్లిదండ్రులు ఆనందం పట్టలేక పిల్లల భవిష్యత్‌ను ఊహించుకుంటూ ఉబ్బి తబ్బిబైయ్యారు. ఈ పోటీలోభాగంగా చిన్ని సిద్దార్ధ చేసి 'పంచదార బొమ్మ' డాన్స్,నిహారికా ఆలపించిన 'దేశభాషలందుతెలుగు లెస్స', అపర్ణ చేసిన 'టివి 9 న్యూస్ యాంకరింగ్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమంలో ప్రాముఖ్యతను సంతరించుకొన్న హైద్రాబాద్ నైటింగేల్ సిస్ట ర్స్ శిల్ప, దీపిక లు తెలుగుదనాన్ని అన్నమయ్య సంకీర్తనలతో ఆలపించగా, అందుకు భిన్నం గా కళ్యాణ్ కట్టమూరి గారి **"అమెరికాలో తెలుగోడు"** ఆల్బమ్ నుండి "రింగ రింగా" సాంగ్ తో ప్రేక్షకులను కేరింతలు కొట్టించారు.

జడ్జీలు పోటీదారుల హావభావాలు అత్యద్భుతంగా నున్నందున తేడాను పసిగట్టుట లో యిబ్బంది పడి ఫస్ట్ ప్రైజ్‌లు తేల్చలేక టై అయిందని మళ్ళీ పరీకంచి వారిలోని తెలుగును రప్పించి క్రింది వారిని విజేతలుగా ప్రకటించి మెమెంటోలను కమిటి సభ్యులు, టి.వి.9 వారు, జడ్జీలు చేతుల మీదుగా అందజేసారు.

**౩-7 సం.బ్యాచ్:** 1. అవంతిక వందనపు 2. ఐయిషా వేముల 3. అమృత తుర్లపాటి & రేయంచు పల్లికొండ **౮-1**
**౨ సం.బ్యాచ్:** 1. సింధూ రావూరి 2. శ్వేత వెనిగండ్ల & వనిత వేముల 3. చరిత మంగిన
**1౩-౨౫ సం.బ్యాచ్:** 1. నీహారిక జలదంకి 2. అపర్ణ వసుమర్తి 3. నివేధ రాజన్

చివరిగా బాటా కార్యవర్గము శ్రీలు వెలిగేటి, శ్రీనివాస్ కొల్లి, శ్రీని మంగిపూడి, కామేష్ మల్ల, రమేష్ కొండ, విజయ ఆనూరి, కళ్యాణ్ కట్టమూరి, యశ్వంత్ కుదరవల్లి, శిరీష బత్తుల, ఉజ్వల్ కన్తల, వీరు ఉప్పాల, కరుణ్ వెలిగేట, ప్రసాద్ మంగిన, రవి తిరువీదుల కార్య క్రమాన్ని విజయవంతం చేసిన అందరికి, ముఖ్యంగా కార్యక్రమ నిర్వహణకు తోడ్పడిన తానా అధ్యక్షలు జయరాం కోమటి, రఘు మల్లాది, స్కోవన్ కన్సల్టింగ్ మరియు దోశప్లేస్ గార్లకు, ఈ కార్యక్రమాన్ని తెలుగువారికి అందించుటకు ముందుకొచ్చిన టి.వి.9 ప్రొడ్యూసర్ హరి, యాంకర్ రమ్య, కెమేరామెన్ శ్రీనివాస్ మొదలైన వారందరికి **కృతజ్ఞతలు** తెలిపి వందన సమర్పణ చేసారు.